



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శుక్రవారం 30 మే 2025

పేజీలు - 11



# జన సునామి..




## మహానాడు బహిరంగ సభకు పోటెత్తిన జనం

### లక్షలాదిగా తరలివచ్చిన టీడీపీ శ్రేణులు

### బస్సులు, లారీలు, ఆటోలు, కార్లు ఎటు చూసిన జనమే

### టీడీపీ నేతల అంచనాకు మించి తరలివచ్చిన ప్రజలు

### జై చంద్రబాబు..జై లోకేష్ నినాదాలతో దద్దరిల్లిన సభ

తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు బహిరంగ సభ జనసునామితో పోటెత్తింది. రాష్ట్ర నలుమూలల నుంచి లక్షల మంది టీడీపీ శ్రేణులు తరలివచ్చారు. 145 ఎకరాల సువిశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ జై చంద్రబాబు, జై లోకేష్ నినాదాలతో మారుమోగింది. 27, 28వ తేదీలలో మహానాడు ప్రతినిథుల సభ సూపర్ సక్సెస్ కావడంతో దేశం శ్రేణులలో కొత్త ఉత్సాహం నెలకొంది. దీంతో మరింత రెట్టింపు ఉత్సాహంతో మూడవరోజు గురువారం భారీ బహిరంగ సభకు జనం భారీగా చేరుకున్నారు. 5లక్షలకు మందికి పైగా ప్రజలు వస్తారనే అంచనాలతో బహిరంగసభలో ఏర్పాటు చేశారు. అందుకు తగ్గట్టుగానే లక్షలాది మంది ప్రజలు సభకు తరలివచ్చారు. సభకు వచ్చే అన్ని రోడ్లు, బస్సులు, లారీలు, ఆటోలు, కార్లతో నిండిపోయాయి. కమలాపురం నియోజక వర్గం పబ్బాపురం, చెర్లోపల్లి పరిసరాలు జనసందోహంతో నిండిపోయింది. ఎటు చూసిన జనమే కనిపించారు. జై చంద్రబాబు, జై లోకేష్ నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. కడప చరిత్రలో నభూతో నభవిష్యతి అన్న రీతిలో బహిరంగ సభ నిర్వహిస్తామన్న దేశం నేతల అంచనాలకు ధీటుగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తండోప తండాలుగా సభకు హాజరయ్యారు. పార్కింగ్ స్థలాలన్నీ వేలాది కార్లతో నిండిపోయాయి. దేశం శ్రేణులు పసుపు జెండాలు చేతబూని ఉత్సాహంగా సభా స్థలికి చేరుకున్నారు. ప్రధానంగా కడప జిల్లాలోని కమలాపురం, కడప, మైదుకూరు, ప్రొద్దుటూరు, బద్వేల్, పులివెందుల, జమ్మలమడుగు నియోజక వర్గాల నుంచి జనం భారీగా తరలివచ్చారు. అన్నమయ్య, సత్యసాయి, అనంతపురం, నంద్యాల, కర్నూల్, ప్రకాశం జిల్లాల నుంచి కూడా టీడీపీ శ్రేణులు తరలివచ్చారు.

# మీ రుణం తీర్చుకుంటా

- ఇది జనప్రభంజనం..
- సీమ గర్జన రాష్ట్రం అంతా మారుమ్రోగాలి
- కడప టీడీపీ అడ్డా అని నిరూపించేందుకే మహానాడు పెట్టాం
- విర్రవీగే వారికి గత ఎన్నికల ఫలితాల్లో జిల్లా ప్రజలు గట్టిదెబ్బకొట్టారు
- 2029లో 10కి 10 స్థానాలు మావే..
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి మహానాడు దేవుని గడపలో జరిగిందని.. రెస్పాన్స్ అదిరింది.. మహానాడు సూపర్ హిట్ అయ్యింది.. మీ రుణం తప్పకుండా తీర్చుకుంటా అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా ప్రజలనుద్దేశించి అన్నారు. మూడు రోజుల మహానాడులో భాగంగా చివరి రోజు జిల్లాలోని కమలాపురం నియోజక వర్గం పుబ్బాపురంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు జనం పోటెత్తారు. జన ప్రభంజనాన్ని చూసి సీఎం ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కడప మహానాడు గ్రాండ్ సక్సెస్ ..మిగతా 2పేజీలో



### జెండా పీకేస్తామన్నారు..

# అడ్రస్ లేకుండా పోయారు

- 2024లో మనది మాస్ విక్టరీ
- 94 శాతం స్ట్రైక్ రేట్తో చరిత్రను తిరగరాశాం
- టీడీపీ కార్యకర్తల పోరాటంతో ఈ విజయం
- సీబీఎన్ అంటే ప్రజలందరికీ ధైర్యం
- అభివృద్ధి వికేంద్రీకరణ మన ఎజెండా..
- ఏడాదిలోనే రూ.8.5లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
- రెడ్ బుక్ కాదు, రెడ్ కలర్ చూసినా వాళ్లకు నిద్ర పట్టడం లేదు
- కడప మహానాడు వేదికపై యువనేత నారా లోకేష్ సింహగర్జన

3లో

## గండికోటను అద్భుత పర్యాటక

# ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

### గండికోట పరిశీలనలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని



**కడప ప్రతినిధి- మేజర్‌న్యూస్ :** 'గండికోటను ఒక అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోని గండికోటకు సుమారు 78 కోట్ల పర్యా టక శాఖ నిధులను కేటాయించాం." అని గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి గారితో కలిసి పెమ్మ సాని గండికోట ప్రాంతాన్ని గురువారం పరిశీలించారు. శిథిలమైన నిర్మాణాలను, అద్భుతమైన శిల్పకళ నైపుణ్యాన్ని పరిశీలించిన ఆయన ఈ ప్రాం తాన్ని మరో గ్రాండ్ కెన్యాన్‌గా పర్యాటక అభివృద్ధి దిశగా నడిపించాలని అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. 'జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డికి, జమ్మలమడుగు ప్రాంతీయులకు, గండికోట స్థానికులకు ..మిగతా 2పేజీలో

## చంద్రన్న మెచ్చుకోలు..

# వాసు భావోద్వేగం!



**కడప- మేజర్‌న్యూస్ :** కడప మహానాడు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి దాని క్రెడిట్స్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి వే అని చంద్రబాబు అనటంతో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి(వాసు) భావోద్వేగానికి గురయ్యారు. కన్నీళ్లు మిగతా 2పేజీలో

# గండికోటను అద్భుత పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)



ముందుగా నా కృతజ్ఞతలు. శ్రీకృష్ణదేవరాయలు గారి హయాంలో భారతదేశం మొత్తం పై దండయాత్రలు జరిగినా గండికోటను మాత్రం శత్రువులు చేదించలేక పోయారు. దాదాపు 200 ఏళ్లకు పైగా మనవాళ్లు ఈ కోటను, విజయ నగర సామ్రాజ్యాన్ని కాపాడారు. అందులో ప్రధాన పాత్ర పోషించిన చీఫ్ కమాండర్ పెమ్మసాని రామలింగ నాయుడు గారు కవచంలా నిలబడ్డారు. 1350వ సంవత్సరం నుంచి 1550వ సంవత్సరం వరకు అనేకమంది ఈ గండికోటను శత్రు దుర్భేధ్య కోటగా నిర్మించడంతో పాటు పాలించారు. విజయనగర సామ్రాజ్య యుద్ధాలలో మెలకువలు తెలిసిన సైనికులను తయారు చేయడంలోను, సైనిక శిక్షణ ఇవ్వడంలోనూ ఈ ప్రాంతం పేరుగాంచింది. శత్రువు కోట లోపలకు అడుగు పెట్టడానికి వీలు లేకుండా అప్పట్లోనే అద్భుతమైన ఆర్కిటెక్చర్ తో ఈ కట్టడాలు నిర్మించారు. బహుమనీ సుల్తాన్లు సైతం కోటలోకి వచ్చేందుకు రెండు - మూడు నెలలు ప్రయత్నించి చివరకు చేతగాక విషం పెట్టి గండికోట నాయకులను చంపారు. అప్పుడు మాత్రమే ఈ కోటను చేజిక్కించుకోగలిగారు. శ్రీకృష్ణదేవరాయలు అనంతరం ఇక్కడి కట్టడాలు బాగా పాడుబ డ్డాయి. ఇంతటి ఘన చరిత్ర, మన భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది. నాతోపాటు ఎన్నారై టీడీపీ సీనియర్ నాయకులు కోగంటి జయరాం గారు కూడా ఉన్నారు. మేమిరువురం కలిసి ప్రపంచంలోని ఎన్నో ప్రాంతాలను సందర్శించాము. అమెరికాలోని గ్రాండ్ కెన్యాన్ కూడా ఇలాగే ఉంటుంది. కానీ అక్కడ గ్రాండ్ కెన్యా న్ కి గండికోటలో లాగా నది ప్రవాహం ఉండదు. ప్రకృతి అద్భుత నిర్మితమైనటువంటి కొండలు ఉన్నటువంటి ఈ ప్రాంతాన్ని అద్భుతంగా అభివృద్ధి చేయవచ్చు. ఈ ప్రాంతం మా పూర్వీకులకు చెందినది కాబట్టి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోని ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేశాము. కేంద్ర టూరిజం శాఖ మంత్రితో మాట్లాడి సుమారు రూ. 78 కోట్ల నిధులను గండికోట అభివృద్ధి కోసం కేటాయింపు చేసుకున్నాము. కాంట్రాక్ట్ టెండర్లని తుది దశలో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఎమ్మెల్యే గారు కూడా చొరచూపి పనులు త్వరగా పూర్తయ్యేలా చేస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకృష్ణదేవరాయలు 100 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని కూడా ప్రకటించారు. కూటమి ప్రభుత్వం రాయలసీమ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, అభివృద్ధికి సహకరిస్తుంది అనడానికి ఇదే నిదర్శనం. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఈ ప్రాంతానికి అసలు ఏం చేశారు? పర్యాటకపరంగా కూడా కనీసం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేకపోయారు. రాయలసీమ ప్రజలు అందరూ ఇది గుర్తుపెట్టుకుని కూటమి ప్రభుత్వానికి అండగా ఉంటారని ఆశిస్తున్నాను." అని మాట్లాడారు. ఈ పరిశీలన0లో స్థానిక టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కూడా పాల్గొన్నారు.

### చంద్రన్న మెచ్చుకోలు..

# వాసు భావోద్వేగం!

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకుని ఏడ్చేశారు. దీంతో పక్కనే ఉన్న సీఎం చంద్రబాబు వాసు ఓదారుస్తూ భుజం తట్టారు. ఈ ఘటన నేపథ్యంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. కడపలో మహానాడు నిర్వహించి మమ్మల్ని గౌరవించిన పార్టీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నా జీవితాంతం కృతజ్ఞతలు. బహిరంగ సభ వేదికపై, నా మనసులో కలిగిన భావోద్వేగం మాటల్లో చెప్పలేనిది. ఆ క్షణం కన్నీళ్లుగా బయటపడింది. ఇది నా వ్యక్తిగత గౌరవం కాదు %-% ఇది కడప ప్రజల విశ్వాసానికి, మా జిల్లాపై పార్టీకి ఉన్న గౌరవానికి చిహ్నం. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా బాధ్యత. ఇప్పుడే కాదు%ౌ% ప్రతి రోజూ కడప కోసం కృషి చేస్తాను అంటూ పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా టిడిపి అద్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# జనసునామి

(మొదటి పేజీ తరువాయి)

అయ్యిందన్నారు. జై తెలుగుదేశం అని కార్యకర్తలతో నినాదాలు చేయించారు. రాయలసీమ గర్జన రాష్ట్రం అంతా మారుమ్రోగాలన్నారు. జనసంద్రంగా కడప నిండిపోయిందన్నారు. ఎన్నోసార్లు కడపకు వచ్చానని.. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు టీడీపీ మహానాడుకు రావడం చూసి కొండంత ధైర్యం వచ్చిందన్నారు. కడపలో మహానాడు పెడితే చాలామంది అనుమానించారని సీఎం తెలిపారు. కానీ కడప టీడీపీ అడ్డా అని నిరూపించేందుకే మహానాడు ఇక్కడ పెట్టామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి మహానాడు దేవునిగడపలో జరిగిందని.. రెస్పాన్స్ అదిరిందన్నారు. మహానాడు సూపర్ హిట్ అయ్యిందని అన్నారు. కడప రాజకీయం మారబోతోందని.. కడప గడపలో మార్పు కనిపిస్తుందని గత ఎన్నికల ప్రచారంలో చెప్పానన్నారు. అహంకారంతో విర్రవీగే వారికి ఎన్నికల్లో కడప జిల్లా ప్రజలు అద్భుతమైన తీర్పునిచ్చారని కొనియాడారు. ఈ ఎన్నికల్లో కడపతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అద్భుతమైన విజయం సాధించామన్నారు. ఉమ్మడి కడపలో పదికి ఏడు స్థానాలు గెలిచామని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి కష్టపడితే 2029 ఎన్నికల్లో పదికి పదికి స్థానాలు గెలుచుకుంటామని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో రాయలసీమ ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని, 52 సీట్లకు 45 సీట్లతో కూటమిని గెలిపించారన్నారు. వైసీపీకి రాయలసీమలో ఏడు సీట్లు వస్తే టీడీపీ కూటమికి ఒక్క ఉమ్మడి కడప జిల్లాలోనే ఏడు సీట్లతో గెలిపించారన్నారు. ఈ తీర్పును మనం అర్థం చేసుకున్నామని.. కానీ ఓడిపోయిన పార్టీ ఇంకా అర్థం చేసుకోలేదని మండిపడ్డారు. టీడీపీ అధికారం కోసం పుట్టిన పార్టీ కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

**అవమానాలు.. నిర్బంధాలు ఎదుర్కొన్నాం..**

అవమానాలు, అక్రమ కేసులు, నిర్బంధాలు అన్నింటినీ ఎదుర్కొన్నారని.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందంటే అది కార్యకర్తలు, నేతలు త్యాగాలే అని తెలిపారు. మెజార్టీలు అత్యధికంగా వచ్చాయన్నారు. ఏడాది క్రితం రాష్ట్రం విధ్వంస పాలనతో 30 ఏళ్లు వెనక్కు వెళ్లిందని విమర్శించారు. 'కష్టాలు, సవాళ్లను చూసి నేను భయపడలేదు. నేను క్లైమోర్ మైన్‌లకు భయపడలేదు. వీటికి భయపడతానా' అని ప్రశ్నించారు చంద్రబాబు. సైకిళ్లు వేసుకుని కడప మహానాడుకు వచ్చారంటూ.. కోడూరు నుంచి సైకిల్ వేసుకుని వచ్చిన వ్యక్తిని సభా వేదికపై సీఎం చూపించారు. ఇటువంటి కార్యకర్తలు ఏ పార్టీకైనా ఉంటారా అని ప్రశ్నించారు. ఇటువంటి కార్యకర్తలు ఉండటం పార్టీకి అదృష్టం అని అన్నారు.

**త్వరలోనే భూసమస్య లేకుండా చేస్తా**

అన్న క్యాంటీన్లు తెరవడం, రోడ్లు బాగుచేయడం, పెన్షన్లు 4 వేలు చేయడం, దేవాలయాల్లో అన్నదానం ప్రారంభం విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేశారు. కేంద్ర పథకాలు నిధులు డైవర్ట్ చేశారని మండిపడ్డారు. తాను వెంటనే పథకాలను పునరుద్ధరించానని తెలిపారు. తెలుగుదేశం అంటేనే బీసీల పార్టీ అని.. బీసీల కోసం బడ్జెట్‌లో రూ.47 వేల కోట్లు పెట్టామని చెప్పారు. పలు బీసీ వర్గాలకు ఇచ్చిన పథకాలను సీఎం గుర్తుచేశారు.



సూర్యఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు ఫ్రీ గా సోలార్ విద్యుత్ ఇస్తామన్నారు. రైతులకు వ్యవసాయ పంపు సెట్లు వద్ద సోలార్ విద్యుత్ పెట్టుకోవాలని సీఎం చెప్పారు. ఉద్యోగులను గత ప్రభుత్వం అవమానాలకు గురి చేసిందని.. కానీ ఇప్పుడు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని తెలిపారు. వారికి ఇప్పటికే రూ.7 వేల 500 కోట్లు బకాయిలు ఇచ్చామన్నారు. కూటమి రాగానే ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు చేశామని తెలిపారు. రాబోయే మహానాడుకు భూ సమస్యలు లేకుండా చేస్తానంటూ ఈ సందర్భంగా సీఎం హామీ ఇచ్చారు.

**ఇక్కడ ఉంది సీబీఎన్.. గుర్తుపెట్టుకోండి**

దేశానికి టెర్రరిస్టుల వలన చాలా నష్టం జరుగుతోందన్నారు. మన దేశంలో, రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదులు వలన నష్టం కలుగుతోందన్నారు. నాసిరకం మద్యం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తాయని అన్నారు. గంజాయ్ వలన అనేక మంది భవిష్యత్ నాశనం అయిందని అన్నారు. అడవులను ఆక్రమించుకొని ఎస్టేట్‌లు కడతారని ఫైర్ అయ్యారు. 'ఆర్థిక ఉగ్రవాదులు గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తా. డ్రగ్స్ అమ్మే వారికి అదే చివరి రోజు అవుతుంది. ఇక్కడ ఉంది సీబీఎన్ అని గుర్తు పెట్టుకోండి' అంటూ సీఎం చంద్రబాబు హెచ్చరించారు.



# సీఎం చంద్రబాబును ప్రపంచం కీర్తిస్తోంది

## కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**



తెలుగువాడి ఆత్మగౌరవ అగ్నిజ్వాలను నాటి ఢిల్లీ పాలకులకు తెలియజేయడం కోసం పుట్టిన పార్టీయే టీడీపీ అని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికి, రాజకీయ స్వాతంత్ర్యం కోసమే ఈ పార్టీ పుట్టిందన్నారు.మహానాడు బహిరంగ సభలో ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికి, రాజకీయ స్వాతంత్ర్యం కోసమే ఈ పార్టీ పుట్టిందన్నారు. మహానాడులో ఆమె మాట్లాడుతూ.. 43 ఏళ్ల తెదేపా 66 చరిత్రలో తొలిసారిగా కడపలో మహానాడు నిర్వహించుకుంటున్నాం. ఈ పార్టీకి క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన కార్యకర్తలే వెన్నెముక. రాష్ట్రంలో మొట్టమొదటిసారి వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు ఇచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్ అయితే.. వాటిని రూ. 4 వేల నుంచి రూ.15 వేల వరకు పెంచిన ఘనత నారా చంద్రబాబునాయుడిది. రాయలసీమ కోసం ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టును నిర్మిస్తే.. ఎస్ఆర్బీసీ, హెచ్ఎన్ఎస్, సీఎన్ఎస్ఎస్, కేసీ కెనాల్లను అభివృద్ధి చేసిన చంద్రబాబు.. లక్షలాది మంది రాయలసీమ ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. ఎన్టీఆర్ ఆశయాలను, సిద్ధాంతాలను కొనసాగిస్తూనే.. పరిపాలన, సంక్షేమం, అభివృద్ధిలో పలు సంస్కరణలను తీసుకొచ్చారు. క్రమశిక్షణ, పట్టుదల, అకుంఠిత దీక్ష, నేర్పు, ఓర్పు కలిగిన విజనరీ నాయకుడిగా చంద్రబాబును యావత్ ప్రపంచం కీర్తిస్తోంది. మనకు కేవలం నదులపై ఆనకట్టలు కనిపిస్తే.. చంద్రబాబుకు మాత్రం నదుల అనుసంధానం గుర్తొస్తుంది. దానికి కార్యరూపమే పట్టిసీమ ఎత్తిపోతల పథకం. పోలవరాన్ని పూర్తి చేసి.. కృష్ణా జలాలను బనకచర్ల రిజర్వాయర్ వరకు తీసుకొస్తే.. రాయలసీమ అభివృద్ధిని ఆపే శక్తి ఎవరికీ ఉండదు" అని మాధవి రెడ్డి అన్నారు.

**టీడీపీ కార్యకర్తలు టచ్ చేసి చూడండి..**

చంద్రబాబు నాయుడు కడపలో పోటీ చేసేందుకు నాకు అవకాశం కల్పిస్తే ఇక్కడ కొంతమంది ఇష్టానుసారంగా మాట్లాడారు. నీ ఇంటికి వస్తామన్నారు.. ఒక్కసారి వచ్చి చూడండి. వీల్ చైర్ లోనే తిరిగి వెళ్తారు. బుడ్డా వెంగళరెడ్డి ఇంటి ఆడబిడ్డను. టచ్ చేసి చూడండి. ఏమి జరుగుతుందో తెలుస్తుంది.. అంటూ ఎమ్మెల్యే మాధవి రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# కడప మేయర్ తొలగింపుపై హైకోర్టు స్టే

## న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంది : మేయర్ సురేష్‌బాబు



**కడవ బ్యూరో -మేజర్‌న్యూస్ :** కడప నగర మేయర్ కె.సురేష్‌బాబు తొలగింపుపై హైకోర్టు స్టే ఇచ్చినట్లు తెలుస్తోంది. మున్సిపల్ శాఖ కార్యదర్శి మేయర్ సురేష్ బాబుపై అనర్హత వేటు వేస్తూ రెండు వారాలు సమయం ఇచ్చిన విషయం విధితమే. దీనిపై ఆయన తొలుత హైకోర్టులో రిట్ పిటిషన్ ను దాఖలు చేయగా సింగిల్ జడ్జి పిటిషన్ ను కొట్టి వేశారు. తర్వాత మళ్లీ రిట్ పిటిషన్ ను దాఖలు చేయగా ఆ పిటిషన్ ను హైకోర్టు ధర్మాసనం విచారించి తొలగింపుపై స్టే మంజూరు చేసినట్లు తెలుస్తోంది. మేయర్ సురేష్‌బాబు తన కుమారుడు అమరేష్ బాబు, సతీమణి జయశ్రీ పేరిట వర్ధిని కన్‌స్ట్రక్షన్ అనే నిర్మాణ సంస్థను ప్రారంభించి నగర పాలక సంస్థలో రూ.36 లక్షలు విలువచేసే కాంట్రాక్ట్ పనులు చేసి అవినీతికి పాల్పడినట్లు ప్రభుత్వానికి పలు ఫిర్యాదులు అందాయి. ఈ వ్యవహారాన్ని నిగ్గు తేల్చాలని ప్రభుత్వం విజిలెన్స్ విచారణ జరిపించింది. అవినీతి జరిగినట్లు విజిలెన్స్ అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో పురపాలక శాఖ కార్యదర్శి మేయర్ సురేష్ బాబుకు నోటీసులు జారీ చేశారు. వివరణ కోరారు. అయితే సురేష్‌బాబు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదని విచారణ పూర్తయిన 24 గంటలు గడవక ముందే మేయర్ సురేష్ బాబుపై అనర్హత వేటు వేస్తూ రెండు వారాలు సమయం ఇచ్చారు. సురేష్ బాబు హైకోర్టుకు వెళ్లడంతో సింగిల్ జడ్జి ఆయన పిటిషన్ ను కొట్టివేశారు. తర్వాత హైకోర్టు ప్రధాన ధర్మాసనానికి అప్పీల్ చేసుకోవడంతో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును నిలుపుదల చేసినట్లు సమాచారం. దీంతో వైసీపీ శ్రేణుల్లో హర్షం వ్యక్తంమైంది.

### న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంది..: కడప మేయర్ సురేష్ బాబు

ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది. న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంది అంటూ మేయర్ సురేష్‌బాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి కుట్ర పూర్వకంగా చేసిన కుట్రలు బట్టబయలు అయ్యాయి. న్యాయస్థానం సరైన తీర్పు ఇవ్వడం సంతోషకరం. ఎప్పటికైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉంటుంది. కడప అభివృద్ధికి మేయర్ గా ఎంతో కృషి చేశా. ఎమ్మెల్యే చేసిన కుయుక్తులు ఏవీ ఫలించలేదు. ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందని మేయర్ తెలిపారు.

# వైఎస్ఆర్ ఘాట్ కు నివాళు లర్పించిన వైయస్ షర్మిల



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ఆర్ సమాధికి కాంగ్రెస్ పిసిసి ఛీఫ్ షర్మిలా రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. గురువారం పులివెందుల పర్యటనకు విచ్చేసిన పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి విచ్చేశారు. అనంతరం ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ఆర్ సమాధి వద్దకు కాంగ్రెస్ నాయకులతో కలిసి పిసిసి ఛీఫ్ షర్మిలా రెడ్డి వెళ్లారు. అనంతరం వైఎస్ఆర్ సమాధికి పుష్ప గుచ్ఛం పెట్టి ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. అనంతరం అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహనికి కూడ పూలమాలలు వేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కాంగ్రెస్ నాయకులు పని చేయాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో వైఎస్ఆర్ చేపట్టిని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. షర్మిలా రెడ్డి వెంట జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి, ప్రొద్దుటూరు కాంగ్రెస్ సమన్వయ కర్త ఇర్ఫాన్ బాషా, పులివెందుల సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డీ, వేంపల్లె మండల అధ్యక్షుడు రామకృష్ణ, రామాంజనేయరెడ్డి, బాలం సుబ్బరాయుడుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జెండా పీకేస్తామన్నారు.. అడ్రస్ లేకుండా పోయారు

**కడప బ్యూరో- మేజర్‌న్యూస్ :**

మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిపై మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ప్రశ్నిస్తే కేసులు.. పోరాడితే అరెస్టులు ఉండేవని లోకేష్ మండిపడ్డారు.టీడీపీ కార్యకర్తల పోరాటంతో వైసీపీ అడ్రస్ లేకుండా పోయింది. పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెపరెపలాడుతోందని తెలిపారు. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో 164 సీట్లు గెలవడం ఆల్‌టైమ్ రికార్డ్ అని అభివర్ణించారు. టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కడప మహానాడు వేదికపైనుంచి లక్షలాదిగా తరలివచ్చిన కార్యకర్తలనుద్దేశించి యువనేత లోకేష్ మాట్లాడుతూ... వైసీపీ విధ్వంస పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది, దేశానికే అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ప్రదేశ్‌గా మార్చేశారు, ఒక్క కొత్త కంపెనీ రాకపోగా ఉన్న కంపెనీలు ఇతర రాష్ట్రాలకు పారిపోయాయి, అంతులేని ధనదాహంతో విషం కంటే ప్రమాదకరమైన మద్యాన్ని ఏరులై పారించి 30వేలమంది అమాయకుల ప్రాణాలను బలిగొన్నారు, వేలకోట్లు దోచుకొని రాష్ట్రాన్ని విధ్వంసం చేసి వెళ్లిపోయారని చెప్పారు. మనకి అధికారం కొత్త కాదు , ప్రతిపక్షం కొత్త కాదు. కానీ 2019 నుండి 2024 వరకూ విధ్వంస పాలన ఎదుర్కొన్నాం. ప్రశ్నిస్తే కేసులు, పోరాడితే అరెస్ట్. మన అధినేతను అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజులు జైల్లో పెట్టారు. నాయకులు, కార్యకర్తల పై వేల కేసులు, అరెస్టులు జరిగాయి. నాయకులు, కార్యకర్తల పై దాడులు చేసారు, హత్యలు చేసారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ప్రత్యర్థులు దాడి చేస్తున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత మన దమ్ము. గొడ్డలితో దాడి చేసినా, కత్తులదాడిచేసి తల నుండి రక్తం కారుతున్నా ఈవిఎం మెషిన్కు సీల్ వేసే వరకూ పోలింగ్ బూత్ లో కూర్చున్న మంజులా రెడ్డి మన ధైర్యం. కత్తి మెడ పై పెట్టి వాళ్ళ నాయకుడి కి జై కొట్టమంటే జై చంద్రబాబు జై టిడిపి అన్న చంద్రయ్య మన స్ఫూర్తి. అరాచకులపై పోరాడి కంటిచూపు కోల్పోయిన చెన్నుపాటి గాంధీనే మనకు ప్రేరణ. ప్రాణాలను ఫణంగా పోరాడే పసుపు సైన్యమే మనబలం. తిరుమల తొలిగడప దేవుని కడప, ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం, అమీన్ పీర్ దర్గా, మరియాపురం చర్చి నెలకొన్న పుణ్యభూమి కడప. పౌరుషం, ఆత్మీయతలను కలగలిపి మహిళలను గౌరవించి గొప్పనేల కడప. కడప మాస్ జాతర మహానాడు అదిరిపోయింది. పౌరుషాల గడ్డపై పసుపు సైన్యం గర్జించింది, దేవుని గడప కడపలో పసుపు పండగ జరుపుకోవడం మన అదృష్టం. 2024లో మాస్ విక్టరీ సాధించాం, రికార్డులు బద్దలు కొట్టాం... చరిత్రను తిరగరాసాం. 94 పర్సెంట్ స్ట్రైక్ రేట్...164 అవుటాఫ్ 175. ఇది కేవలం రికార్డ్ కాదు ఆల్ టైం రికార్డ్. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటుదెబ్బ. జెండా పీకేస్తాం అన్నారు. పార్టీ కార్యాలయానికి టులెట్ బోర్డు పెట్టుకున్నారు. పార్టీ లేకుండా చేస్తామన్నోళ్లు అడ్రెస్స్ లేకుండా పోయారు. వై నాట్ 175 అన్నారు. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. మన బొమ్మలు పెట్టి బాక్సింగ్ చేసారు... ఎన్నికల్లో ప్రజలు ఫుట్ బాల్ ఆడుకున్నారు. ఏ తప్పు చేయని మన అధినేతను అరెస్ట్ చేసారు. ప్రజలు వాళ్ళ నాయకుడిని ప్యాలస్‌లో పెట్టి తాళం వేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి, గౌరవ మంత్రులు, గౌరవ ఎమ్మెల్యేలు, 82 బ్యాచ్ సీనియర్ నాయకుల దగ్గర నుండి 2025 బ్యాచ్ జూనియర్లకు, ప్రజలకు, అందరి కంటే ముఖ్యం, ఎత్తిన జెండా దించకుండా, మడమ తిప్పకుండా తెలుగుదేశం పార్టీకి కాపలా కాస్తున్నప్రాణసమానమైన కార్యకర్తలకు నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

### దేవుని గడప సాక్షిగా ప్రజలకు 4ప్రశ్నలు

దేవునికడప సాక్షిగా ఇక్కడి ప్రజలను నాలుగు ప్రశ్నలను అడగాలనుకుంటున్నా. 1). తల్లిని చెల్లిన మెడబట్టి బయటకు గెంటిదెవరు..? 2). సొంత బాబాయిని గొడ్డలిపోటుతో లేపేసిందెవరు? 3). జె-బ్రాండ్స్ తో పేదల రక్తం తాగిందెవరు? 4). బల్లకింద రెడ్ బటన్ నొక్కి ప్రజలను బాదిందెవరు?

### ఆరుశాసనాలే మన శ్వాస!

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్నారు అన్న ఎన్టీఆర్. అందుకే మనం ఆరుశాసనాలు తీసుకున్నాం. కడప మహానాడులో ఏకగ్రీవంగా ఆమోదించిన ఆరుశాసనాలను పొలిట్ బ్యూరో సభ్యుడి నుంచి సామాన్య కార్యకర్త వరకు శ్వాసగా భావించి చిత్తశుద్ధితో అమలుకు కృషిచేయాలి. 1). తెలుగుజాతి - విశ్వఖ్యాతి, పేదలసేవలో - రీఇంజనీరింగ్, స్త్రీశక్తి,, యువగళం, అన్నదాతకు అండగ, కార్యకర్తే అధినేత. మనకు రాష్ట్రప్రజలు, ప్రజల ముఖాల్లో చిరునవ్వు, వారి సంతోషమే ముఖ్యం. ఇందుకోసం అహర్నిశలు కష్టపడి ప్రజల మనసు గెలుద్దాం. సమస్యలుంటే ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించుకోవాలి. స్థానికంగా సాధ్యం కాకపోతే మా దృష్టికి తీసుకువస్తే మేమే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాం. రాజమండ్రి జైలులో చంద్రబాబును చూసినపుడు చాలా బాధేసింది. అలిపిరిలో ఆయనను చంపేందుకు బాంబు పేల్చారు. ప్రజలకు అండగా నిలచేందుకు భగవంతుడు ఆయనను ఈనాడు మన ముందుంచారు.

### సిబిఎన్ అంటే ఒక బ్రాండ్

తెలుగు వారిని ప్రపంచ పటంలో పెట్టింది మన బ్రాండ్ సిబిఎన్. అప్పుడు ఐటీ ఇప్పుడు ఏఐ. అప్పుడు హైటెక్ సిటీ ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ. అప్పుడు సైబరాబాద్ ఇప్పుడు అమరావతి. అప్పుడు రూ.200 పెన్షన్ ను రూ. రెండు వేలు చేసింది మన సిబిఎన్...ఇప్పుడు పెన్షన్ ను రూ.నాలుగు వేలు చేసింది మన సిబిఎన్. అన్న క్యాంటిన్లు, డ్వాక్రా, దీపం, పేదల చిరునవ్వు మన సిబిఎన్. సిబిఎన్ అంటే డెవెలప్మెంట్, సిబిఎన్ అంటే సంక్షేమం, సిబిఎన్ అంటే మానవత్వం. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు ట్రెండ్ సెట్



చేస్తారు. సినిమా స్క్రీన్ అయినా పొలిటికల్ స్క్రీన్ అయినా ఆయనే లెజెండ్. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం. ఆయనే రాముడు, ఆయనే కృష్ణుడు, ఆయనే భీముడు, ఆయనే అర్జునుడు, ఆయనే కర్ణుడు, ఆయనే ప్రజల గుండెల్లో దేవుడు.

### దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది ఎన్టీఆర్

పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి రావడం ఒక చరిత్ర. దేశానికి సంక్షేమం, అభివృద్ధి పరిచయం చేసింది ఎన్టీఆర్. రూ.2 కే కిలో బియ్యం, పెన్షన్, రూ.50 కే హార్స్ పవర్ విద్యుత్, జనతా వస్త్రాలు, పక్కా ఇల్లు, గురుకుల పాఠశాలలు, మధ్యాహ్న భోజన పథకం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్ పట్వారి విధానం రద్దు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు, మహిళలకు రిజర్వేషన్లు. అభివృద్ధి అయినా, సంక్షేమం అయినా ఎన్టీఆర్ ఒక బ్రాండ్. తెలుగువారి ఆత్మగౌరవం విశ్వ విఖ్యాత, నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు.

### రాష్ట్రాన్ని కాపాడుకోవడానికే కూటమి ఏర్పాటు

రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి కూటమి ఏర్పడింది. ప్రజల కోసం ప్రధాని నరేంద్ర మోదీ గారు, జనసేన అధినేత పవనన్న, మన చంద్రన్న జెండాలు, ఎజెండాలు పక్కన పెట్టి కలిసి పనిచేసారు. ప్రజలు కూటమిని ఆశీర్వదించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇస్తున్నాం. పూర్తిగా బెడ్ కే పరిమితం అయిన వారికి రూ.15 వేలు అందిస్తున్నాం. నేను ఈ వేదిక మీద నుండి వైసిపి వాళ్ళను ప్రశ్నిస్తున్నా వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడానికి మీకు ఎన్ని ఏళ్ళు పట్టింది? 5 ఏళ్ళు పట్టింది. దీపం పథకం లో 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్న క్యాంటీన్లు తెరిచాం. పేద వాళ్లు కడుపునిండా భోజనం చేయడం కూడా జగన్ మోహన్ రెడ్డి గారికి ఇష్టం ఉండదు అందుకే అప్పుడు అన్న క్యాంటిన్లు మూసేసారు.

### త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ

త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇస్తాం. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుచేస్తాం. 16,347 పోస్టులతో మెగా డీఎస్సి నిర్వహిస్తున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపిస్తున్నాం. రాయలసీమ ను ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, రెన్యూవబుల్ ఎనర్జీ, హార్టీ కల్చర్ హబ్ గా తయారు చేస్తున్నాం. ప్రకాశం జిల్లా లో రిలయన్స్ సిబిజి ప్లాంట్లు, ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వా అభివృద్ధిచేస్తున్నాం. ఉత్తరాంధ్ర లో ఐటీ, ఫార్మా, మెడికల్ ఎక్విప్మెంట్ తయారీ, ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాబోతున్నాయి. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాం. ఇప్పటికే రూ.8.5 లక్షల కోట్ల పెట్టుబడి వాటి ద్వారా 6 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు చేసుకున్నాం. యువగళం పాదయాత్ర సమయంలో రాయలసీమ ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూశాక ఈ కడపగడ్డపైనే మిషన్ రాయలసీమ ప్రకటించా. అప్పుడు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా చంద్రబాబు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోంది. గత ఎన్నికల్లో ప్రభుత్వ ఉద్యోగులంతా కూటమికి సహకరించారు. వారి సమస్యలన్నీ ఒక పద్ధతి ప్రకారం పరిష్కరిస్తాం.




# మహానాడు ప్రభంజనం



















# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు

కడప మేజర్ న్యూస్ :

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటి వరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల గురువారం ఆదే శాలు జారీ చేశారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయు లకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని ఆ ప్రకటనలో శ్రీ హిమాన్షు శుక్ల తెలియ జేశారు.

# వచ్చే మహానాడుకు వైసీపీ భూస్థాపితం

## మహానాడు బహిరంగ సభలో బీటెక్ రవి సంచలన వ్యాఖ్యలు




పులివెందుల మేజర్ న్యూస్ వచ్చే మహానాడుకు వైసీపీ భూస్థాపితం అవుతుంది మహానాడు బహిరంగ సభలో బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాయలసీమ గడ్డ టీడీపీ అడ్డా అని నిరూపితమైంది కడపజిల్లా ఉక్కు నిర్మాణం చేపడతాం, గత ఐదేళ్లు రాయలసీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులను జగన్ గాలికి వదిలేశాడు, రాయలసీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత తెలుగు దేశం పార్టీదే, ఆనాడు నందమూరి తారక రామారావు తెలుగు గంగ ద్వారా తమిళ నాడుకు నీళ్లు ఇచ్చి తమిళ ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే, వచ్చే ఎన్నికల్లో జగన్ పోటీ చేయడు గాలి జనార్ధన్ రెడ్డి లాగా ఈయన కూడా డిస్ ఖ్వాలిఫై అవుతాడు లిక్కర్ కేసులో జగన్ వివేక హత్య కేసులో అవినాష్ జైలుకు వెళ్ళడం ఖాయం, వైస్సార్ జగన్ ఇద్దరు సిఎంలుగా పని చేసిన కూడా పులివెందులకు ఏమి చేయలేదు జల జీవన్‌ను పూర్తి పులివెందుల ప్రజల దాహార్తిని తీర్చడం జరిగింది. ఐఎస్, ఐపీస్ అధికారుల ను వాడుకొని జైలుకు పంపించడం వైస్ ఫ్యామిలీతోనే సాధ్యం అయ్యింది. జగన్‌ని నమ్ముకుంటే జైలే గతి అని అధికారులకు అర్థం అయ్యింది. పులివెందుల నియోజకవర్గ మహానాడులో తిర్మనాలను సీఎం చంద్రబాబు ఆమోదించారు. పులివెందులను అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దువ్వూరు మండలం నుండి మహానాడు సభకు బయలుదేరిన టిడిపి శ్రేణులు

## టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి రమణారెడ్డి



దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండలం నుండి కడపలో మూడ వ జరుగుతున్న మహానాడుకు టిడిపి నాయ కులు కార్యకర్తలు వేల మంది గురు వారం బయలు దేరారు. మైదు కూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు దువ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు బోరెడ్డి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో అన్ని పంచాయతీల నుంచి నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. మండల పరిధి లోని తెలుగుదేశం నాయకులు పాపినేని రాంబాబు, అందే శ్రీనివాసులు, చెన్నక్కగారి సుబ్బారెడ్డి, కారపు రెడ్డి సంజీవరెడ్డి, చింత కుంట హుస్సేషా, తాహర్ హుస్సేన్, బందే ఖాన్, పెంచికల పాటి వెంకట సుబ్బయ్య, గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, బోరెడ్డి వెంకటా ండ్డి,పొలిమేర రవీంద్రారెడ్డి, పొలిమేర అమర్నాథ్‌రెడ్డి, మాచన పల్లె నాగేశ్వర్ రెడ్డి, జొన్నవరం వెంకటేశ్వర రెడ్డి, మారుగాని సురేష్ యాదవ్, ఎన్. రాజశేఖర్ రెడ్డి,తోట శేసయ్య రాయల్, తాటి శ్రీనివాసులు యాదవ్, నీలాపురం రాఘు వేంద్ర యాదవ్, పంగా సుబ్బరాయుడు యాదవ్, పోలు రామ మోహన్ రెడ్డి, జేష్ఠది ఆశీర్వాదం, బాలాయ పల్లె వీరన్న యాదవ్ టిడిపి నాయకులు, కార్యకర్తలు మహానాడుకు తరలి వెళ్లారు

# ప్రవీణ్ స్థాయి మరచి విమర్శలు చేయటం సరికాదు

## వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రవీణ్ స్థాయి మరచి విమర్శలు చేయటం సరికాదని, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మహానాడు సందర్భంగా కడపలో టిడిపి శ్రేణులు దివంగత ముఖ్య మంత్రి రాజశేఖరరెడ్డి విగ్రహానికి టిడిపి జెండాలు అలంకరించడాన్ని తాను తప్పుపట్టి తనదైన రోజున టిడిపి నాయకుల ఇంటి పైనే వైసిపి జెండా కడతానని చెప్పానని, దానికి ప్రతిగా టిడిపి మాజీ ప్రొద్దుటూరు ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఏకంగా తన ఇంటి గేటుకు టిడిపి జెండా కడతానన్నారని, కానీ ప్రవీణ్ కాదని, రాష్ట్రంలోని టిడిపి నాయకులు ఎవరూ ఆ సాహసం చేయలేరని, కారణం తాను వారి ప్రలోభాలకు లొంగను, వారితో ధర్మయుద్ధంలో ఓడనని వివరించారు. వారి ప్రలోభాలకు లొంగకపోవడానికి కారణం తమ అధినేత జగన్ మోహన్ రెడ్డి అని, ప్రజా సంకల్ప యాత్రలో జగన్ తో కలిసి నడిచిన జింకా విజయలక్ష్మికి పద్మశాలీయ కార్పోరేషన్ ఛైర్మన్ పదవి, మరో పద్మశాలీయ మహిళ భీమునిపల్లి లక్ష్మీదేవికి మున్సిపల్ ఛైర్మన్, యాదవ కులస్తుడైన రమేష్ యాదవ్ కు ఛైర్మన్ పదవి దక్కనందుకు ఏకంగా ఎమ్మెల్సీ పదవీ, వైసిపి కోసం నిబద్ధతగా పనిచేసిన చిప్పగిరి ప్రసాద్ కు టిటిడి బోర్డు మెంబరు, వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతికి ఆతిథ్యమిచ్చిన టంగుటూరు మారుతీ ప్రసాద్ కు సైతం టిటిడి బోర్డు మెంబరు ఇలా సామాన్యులను అందలమెక్కించే జగన్ గుణం అని వివరించారు. తనకు ప్రొద్దుటూరు ప్రజలు రాజకీయ సమాధి కట్టారని ప్రవీణ్ అంటున్నారని, కానీ ఇప్పటికీ 10 సార్లు రామేశ్వరంలో తామే కౌన్సిలర్ అని తెలిపారు. తాను పదవిలో వుండగా ఏనాడూ టిడిపి కార్యకర్తలను ఇబ్బంది పెట్టలేదని ప్రవీణ్ అంగీకరించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తాము తమ ఛైర్మన్, కౌన్సిలర్లు, వైసిపి ప్రజాప్రతినిధులు కేవలం ప్రొద్దుటూరు అభివృద్ధికి మాత్రమే కృషి చేశామని వివరించారు. తమ హయాంలో అసంపూర్తిగా వున్న అభివృద్ధి పనులను పూర్తి చేసి, ఎమ్మెల్యే వరద, ఆయన తనయుడు కొండారెడ్డి ప్రొద్దుటూరు ప్రజలకు ఇచ్చిన హామీలు, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వివరించారు. మహానాడు కు టిడిపి శ్రేణులు కాకుండా, పొదుపు సంఘాల మహిళలను, ఉపాధి హామీ కూలీలను తరలించడం సిగ్గుచేటన్నారు. ప్రజలకు, నాయకులకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కే పార్టీ టిడిపి అని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా నేటికీ సూపర్ సిక్స్ అమలు కావడం లేదని, గతంలో లోకేష్ యువగళం పాదయాత్రలో శివాలయం సెంటర్ లో ప్రవీణ్ కుమార్ రెడ్డికి ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే టికెట్ అని చెప్పి విస్మరించారని విమర్శించారు. ప్రవీణ్ అధిష్టానం నుండి పదవీ తెచ్చుకోవాలని సూచించారు. తాను అతని సవాల్ ను స్వీకరించనని తెలిపారు. ఇకనైనా టిడిపి నాయకులు అభివృద్ధి పై దృష్టి సారించాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, రాగుల శాంతి, గరిశపాటి లక్ష్మీదేవి, అనిల్ కుమార్, గోపవరం పంచాయతీ ఉప సర్పంచ్ రాఘవేంద్ర రెడ్డి, మండల వైసిపి అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, వైసిపి నాయకులు గంజికుంట ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ నాపరాయి పారిశ్రామికవేత్త శరత్ చంద్రబాబు మృతి

## పలువురు నాపరాయ పరిశ్రమ యజమానులు సంతాపం




ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధి లోని వినాయక నగర్‌లో నివాసం ఉండే చింతల శరత్ చంద్ర బాబు(75) నాపరాయి ప్రముఖ పారిశ్రామికవేత్త గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే పలువురు నాప రాయి పారిశ్రామికవేత్తలు యజమానులు ఇంటికెళ్లి సంతాపం తెలియజేశారు. మాజీ మంత్రి మైసూర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పేర్ల శివారెడ్డి వారి హయాంలో ఎర్రగుంట్ల మండల జడ్పిటిసి చింతల చెంద్రాయుడు బాగా రాణించాడు. రాజకీయాల్లో మంచి పట్టున్న కుటుంబం చింతల చెంద్రాయుడు కుమారుడు చింతల శరత్ చంద్ర బాబు రాజకీయాలను రాణిస్తూ నాపరాయ పరిశ్రమ నువ్వు ఏర్పాటు చేసి పలువురు కూలీల కు ఉపాధి కల్పించిన విషయం అందరికీ తెలిసిందే ఆటు రాజకీయాల్లో, ఇటు నాపురాయ పరిశ్రమలలో రంగంలో రాణించి అందరి మన్నలలో పొందిన వ్యక్తి చింతల శరత్‌చంద్రబాబు ఇంటిలోనే తుది శ్వాస విడిచారు. ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని పలువురు నాప రాయి పరిశ్రమ యజమానులు ఆయన ఇంటికి వెళ్లి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో కార్మిక సంఘం నాయకుడు, మాజీ మంత్రి మైసూరారెడ్డి సోదరుడు రమణారెడ్డి, మాజీ జెడ్పటీసీ సభ్యులు వెంకట శివారెడ్డి, నాపరాయి పరిశ్రమ యజ మానులు రవి ప్రసాద్ రెడ్డి , జక్కు చెన్నకేశవరెడ్డి , పవన్ కుమార్ రెడ్డి లతోపాటు ఇతరులు ఉన్నారు.

# ఓబుళరెడ్డి నరసింహారెడ్డి నేత్రదానం

## ఇద్దరు అంధులకు చూపు



పులివెందుల వేముల మేజర్ న్యూస్ వేముల మండలం నారేపల్లి గ్రామానికి చెందిన ఓబుళరెడ్డి నరసింహారెడ్డి (86 సంవత్సరాలు) మరణించడం తో ఆయన కుమారులు ఓబుళరెడ్డి, నరసింహా రెడ్డి, కుమార్తె లు లక్ష్మీ నరసమ్మ, భాగ్య లక్షుమ్మ, కోడళ్ళు నాగలక్షుమ్మ, గంగాదేవి, అల్లుడు నాగభూషణ రెడ్డి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజులకు సమా చారం ఇవ్వడంతో టెక్నీషి యన్ హరీష్‌తో కలిసి మృతుని గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్ని యాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు వయసుతో సంబంధం లేకుండా ఎవరు మరణించిన నేత్రదానంపై అవగాహన కలిగి 709320 4537 లేదా 9966509364 లకు సమాచారం అందించి మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు ప్రతి కుటుంబం ముందుకు వచ్చి అంధ రహిత సమాజ నిర్మాణానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన గుడిమే సునీల్ కుమార్



కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండలంలో గత పది సంవత్స రాల నుండి ప్రజా సమస్యలైనా తాగునీరు, డ్రైనేజీ, సమస్యలపై పేదల కోసం, విద్యార్థిలు ,యువకులు , పోరాటాలు నిర్వహిస్తూ, పార్టీ నిబద్ధత కలిగిన వ్యక్తిగా, విద్యావంతుడు, స్నేహశీలి, ప్రతి ఒక్కరితో అవినాభా సంబంధాలు కలిగిన వ్యక్తిగా కలసపాడు మండల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి గుడిమే సునీల్‌కుమార్ రెండవ సారి ఏకగ్రీవంగా సిపిఐ మండల కార్యదర్శిగా ఎన్ని కవ్వడం, మండల సహాయ కార్యదర్శులుగాభాషా ,నారాయణ, కోశాధికారిగా రాయప్ప,తో పాటు కమిటీ సభ్యులుగా పదిమంది సభ్యులతో కూడిన కమిటీ ఎన్నుకోవడం జరిగింది

## ఒక రోజు ముందే మేనెల పెన్షన్ పంపిణీ

### ఎంపిడిఓ మహబూబ్ బీ



కలసపాడు మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మే నెల పెన్షన్ మొదటి తారీకు ఆదివారం అయి నందున ఈ నెల చివరి రోజున మే నెల పెన్షన్ 4746 లబ్ధిదారులకు 21349000 అమౌంట్ అందించే బాధ్యత చేపట్టాలని ఆదేశించినట్లు ఎంపీడీవో మహబూబ్ బీ గురు వారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల సచివాలయ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధతో ప్రతి ఇంటికి వెళ్లి పెంచవ్ దారులందరికీ సక్రమంగా పంపిణీ చేసేందుకు వారి ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి లబ్ధిదారులకు సేవలు అందించాలని ఎంపీడీవో మహబూబ్ బీ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. పెన్షన్ పంపిణీలు ఎలాంటి అవకతవకలు జరిగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలసపాడు ఎంపీడీవో మహబూబ్ బీ పేర్కొన్నారు.

## బ్రహ్మంగారిమఠం నుండి భారీ సంఖ్యలో మహానాడు సభకు బయలుదేరిన టిడిపి శ్రేణులు





బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారిమఠం నుండి భారీ సంఖ్యలో కడప లో మూడవ జరుగుతున్న మహానాడు కు టిడిపి నాయకులు కార్యకర్తలు సుమారు 25 వేల మంది గురువారం బయలుదేరారు. మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు బ్రహ్మంగారిమఠం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి నాయకత్వంలో రేకులకుంట పంచాయతీ నుంచి భారీగా నాయకులు కార్యకర్తలు బయలుదేరారు. మండల తెలుగుదేశం నాయకులు పోలి రెడ్డి , ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి , సాంబశివరెడ్డి, పూజ శివయ్య, నారాయణ యాదవ్ , నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఉల్లాసంగా ఉత్సాహంగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో పుట్టాల శివ, మేకల సుధాకర్, నాగయ్య యాదవ్, బాలకృష్ణ ,ఖాదర్, సురేంద్ర, నాగరాజు రాయల్, వినోద్ రాయల్,ఆవుల దస్తగిరి, మాజీ విలేఖరి రామయ్య, బోలా శ్రీను, గురవయ్య ఉన్నారు.

## నేడు మైదుకూరు కార్యకర్తలతో సమావేశం

### హాజరుకానున్న మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



దువ్వూరు,మేజర్ న్యూస్ : నేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తు న్నట్లు వైకాపా నాయకులు తెలిపారు. శుక్రవారంఉదయం 9.0 గంటలకు మైదుకూరులోని వైయస్ఆర్‌సిపి కార్యాలయంలో మైదుకూరు మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో మైదుకూరు నియోజకవర్గ వైయస్ఆర్ సిపి సమావేశం నిర్వహిస్తున్నట్లు కార్యాలయ సెక్రెటరీ తెలిపారు. కార్యక్రమానికి మైదుకూరు నియోజకవర్గ వై.యస్.ఆర్.సిపి నాయకులు, కార్యకర్తలు, ఎంపీ టీసీలు, జడ్పీటీ సీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, చైర్మన్‌లు, కౌన్సిలర్‌లు, పార్టీ సంబంధిత కమిటీ మెంబెర్ పాల్గొనవలసిందిగా తెలిపారు.

# పులివెందుల పెద్దాయన వై.ఎస్. రాజారెడ్డి

## శతజయంతి ఉత్సవాలు




సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురం మండల కేంద్రంలో సింహాద్రిపురం వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెన్నపూస రామమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించి దివంగత వై.ఎస్. రాజారెడ్డి సేవల గురించి కొనియాడడం జరిగినది. పులివెందుల ప్రాంత పేద ప్రజల కోసం 1970 లోనే అధునాతన ఆసుపత్రిని నిర్మించి సేవలను అందించారని కొనియా డారు. పులివెందుల ప్రాంతంలో అందరూ విద్యావంతులు కావాలనే ఉద్దేశంతో సింహాద్రిపురం లో వై.ఎస్.ఆర్.ఆర్.జూనియర్ కళాశాల, పులివెందులలో వై.ఎస్.ఆర్.ఆర్.డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలను నెలకొల్పి కొన్ని వేల మంది విద్యావంతులను తయారు చేయడంతో ఈ రోజు ఎంతోమంది ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారు. పులివెందుల ప్రాంత అభివృద్ధి కోసం దివంగత వై.ఎస్. రాజారెడ్డి తన వంతు కృషి చేశారని తెలిపారు. ఆయన వేసిన అడుగుల నుంచి ఇద్దరు ముఖ్య మంత్రులను ఈ రాష్ట్రానికి అందించిన ఘనత ఆయనది అని తెలపడం జరిగినది. అభిమానులు, ప్రజల సమక్షం లో వై.ఎస్. రాజారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేకులు కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల వైఎస్ఆర్‌సిపీ. నాయకులు వెన్నపూస అరవింద నాథ రెడ్డి, బి.ఎన్.బ్రహ్మానంద రెడ్డి, కిశోర్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, కృపాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సర్పంచులు ఆర్.శివారెడ్డి, బి. శివారెడ్డి, మహేశ్వర రెడ్డి, రామోహన్, ద్వారకనాథ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, సోమ శేఖర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ప్రహ్లాద రెడ్డి, ఎంపీటీసి లు బాబు రెడ్డి, ముల్లా జాఫర్, రాజబాబు, నాయకులు వి.సుదర్శన్‌రెడ్డి, కృష్ణా రెడ్డి, మధురెడ్డి, రుషికేశవ రెడ్డి, చేన్నకేశవ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సురేష్, కిశోర్ రెడ్డి, బాబురెడ్డి, మల్లికార్జున రెడ్డి, సి.కె.బాబు రెడ్డి, విశ్వనాథ రెడ్డి, ఆనంద్ రెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా బషీర్, షబ్బీర్, గౌస్, గౌస్‌పీర్, ముల్లా బిలాల్, ఎస్సీ నాయకులు గంగాధర్, ప్రసాద్, మహేష్, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## రేపు చలో సంగమేశ్వరం భారీ బహిరంగ సభకు తరలిరండి

### ఏపీ డిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ నాగరాజు

### జిల్లా రైతు సంఘాల సమైక్య అధ్యక్షులు వీరనారాయణరెడ్డి



దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండల కేంద్రం లోని సర్కిల్ నందు రైతు ,రైతు కూలీలతో కలిసి కరపత్రల ఆవిష్కరణ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు, అధ్యక్షులు చాగం రెడ్డి వీరనారాయణరెడ్డిలు పిలుపునిచ్చారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో మే నెల 31న సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన తొమ్మిదో వార్షికోత్సవ సంగమేశ్వర సభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ అంటే అమరావతి, పోలవరం కాదు అందరి ప్రదేశ్ అంటూ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలను అమలు చేయడంతో పాటు రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ, పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు త్రాగునీరు అందించాలని, మైదుకూరులో మూతపడిన దాణా పరిశ్రమతో పాటు విజయ పాల డైరీ నీ మళ్లీ తెరిపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ,అలాగే చెన్నూరు చక్కెర పరిశ్రమతో పాటు పొద్దుటూరు పాల కేంద్రాన్ని తిరిగి యధావిధిగా కొనసాగించాలని, కడపలో ఎర్రచందన ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, రాయలసీమ వ్యాప్తంగా మూతపడిన పరిశ్రమలను తెరిపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా రాయలసీమ త్రాగునీరు సాగునీటికే పరిమితం చేయాలని కృష్ణానది యాజమాన్య కర్నూల్‌లో ఏర్పాటు చేయాలని, యువత భవిష్యత్తుకు విద్యాలయాలు పరిశ్రమలు అమరావతి ఫ్రీడంతో సీమ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని, హంద్రీ నీవా తెలుగు గంగా గాలేరు నగరి వెలుగొండ ప్రాజెక్టులు మూడేళ్లలో పూర్తికి చర్యలు చేపట్టాలని, 1500 కోట్ల నిధులతో వచ్చే ఖరీఫ్ కు పది లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేపట్టాలని, ఉంద్రేవుల తుంగభద్రా జవు సమాంతర కాలువ వేదవతి ఎత్తిపోతల ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని, రాయలసీమలోని ప్రధాన కార్యాలను తరలింపును తక్షణమే నిలబదల చేయాలని, శ్రీశైలం ప్రాజెక్టు పరి రక్షణకు లంజపుల్ మరమ్మతులుతో పాటు కూడిక నివారణ శ్రీశైలం రిజర్వాయర్ జీవితకాలం పెంచడానికి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం కై మే నెల 31న సంగమేశ్వరం దగ్గర జరగబోయే భారీ బహిరంగ సభకు ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, యువకులు, కవులు, రచయితలు మేధావులు ,రైతులు ,కార్మికులు తోపాటు సాధారణ ప్రజానీకం పాల్గొని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునివ్వడం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసభల్లో కేవలం మాటలకే పరిమితం అవుతూ సమయాన్ని వృధా చేస్తున్నారని ఇప్పటికే కరువు సీమగా ఉన్న రాయలసీమలో రైతాంగం కొట్టుమిట్టాడుతుందని రైతు ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించి సత్వర న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ఆన్ ఎంప్లాయిస్ అండ్ ట్రైనుడు టీచర్స్ యూనియన్ రాయలసీమ కన్వీనర్ నాగ సుబ్బరాయుడు, వెంకటయ్య, ముల్లా హుస్సేన్ ,హుస్సేన్ అబ్దుల్ రసూల్, పీరా నాగయ్య, రహీం, నారాయణ , వీరన్న, కార్మికులుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా మారిన ఎర్రగుంట్ల




ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల నగర పంచాయతీ నుంచి సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేస్తూ మున్సిపల్ అడ్మిషన్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 2012లో ఎర్రగుంట్ల గ్రామపంచాయతీ నుండి నగర పంచాయతీగా మారింది. అప్పుడు ఎర్రగుంట్ల నగర పంచాయతీలో 8000 కుటుంబాలు ఉండేవి. ఇప్పుడు 12000 కుటుంబాలకు చేరుకుంది. ఎర్రగుంట్ల నగర పంచాయతీని అప్‌డేట్ చేయడానికి స్థానిక జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఎర్రగుంట్లను సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా అగ్రేడ్ చేస్తూ ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీ ఎర్రగుంట్ల మారిన తర్వాత ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు కూడా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా ఎర్రగుంట్ల నగర పంచాయతీ నుండి సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా మారింది.

# కడప గడ్డ టీడీపీ అడ్డా...ఇది జగన్ గడ్డ కాదు

## పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి



పులివెందుల మేజర్ న్యూస్: కడపజిల్లా అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది కడపజిల్లా ప్రజల చిరకాల వాంఛ కడప ఉక్కును పూర్తి చేస్తాం దానికి ప్రణాళికలు తయారు చేస్తున్నాం. ఈ మహానాడులో కడప ఉక్కు గురించి సీఎం చంద్రబాబు ప్రకటన చేస్తారు. రెడ్ బుక్ పేరుతో మేము ఎవరి మీద కక్షసాధింపు చర్యలు చెప్పట్టలేదు చట్టం ప్రకారం ఎవరు అయ్యితే తప్పు చేశారో వారు మాత్రమే జైలుకు పోతా రని బిటెక్ రవి పేర్కొన్నారు ఈ సందర్భంగా మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వచ్చే మహానాడుకు వైసీపీ పార్టీ క్లోజ్ అవుతుంది లిక్కర్ స్కాములో జైలుకు వెళ్లడం ఖాయం. నా పదవి విషయం సీఎం చంద్ర బాబు చూసుకుంటారు ప్రస్తుతం నియో జక వర్గ ఇంచార్జ్గా పులివెందుల ప్రజలకు ప్రజా సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం అని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మహానాడు బహిరంగ సభలో కలసపాడు నాయకులు



కలసపాడు మేజర్ న్యూస్ కడపలో మూడు రోజులపాటు జరుగుతున్న తెలుగు దేశం పార్టీ మహానాడు కార్యక్రమా నికి మూడవ రోజు బహిరంగ సభకు మండ లంలోని చెన్నారెడ్డిపల్లి తెదేపా నాయ కులు కొండా లక్ష్మీ రెడ్డి ముత్తుముల చంద్రశేఖర్ రెడ్డి నాగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి రామ లక్ష్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెదేపా ప్రముఖ నేతలను మంత్రులతో కలవడం జరిగింది

# మహానాడు బయలుదేరిన టిడిపి నాయకులు



కాశి నాయన మేజర్ న్యూస్. బద్వేల్ నియోజకవర్గంలోని కాశి నాయన మండలం సావిశెట్టిపల్లె టిడిపి నాయకులు మురుకుటి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలతో కడపలో జరుగు మహా నాడు కార్యక్రమానికీ బస్సుతో తన కార్యకర్త లతో తెలుగుదేశం పార్టీ జండా ఊపి అభివా దం తెలుపుతూ జై తెలుగుదేశం జై చంద్ర బాబు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలం నుంచి తన కుటుంబము తన కార్యకర్తలు పార్టీ కోసం ఎంత దూరమైనా ప్రయాణి ఇస్తామని. తెలుగు దేశం పార్టీ పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీగా ఆనిఆయన తెలిపారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మురుకుటి వేణుగోపాల్ రెడ్డి విజయ్కుమార్ రెడ్డి సుబ్బా రెడ్డి డీలర్ జగదీశ్వర్ రెడ్డి కృష్ణారెడ్డి చెన్నా రెడ్డి రామ సుబ్బా రెడ్డి టిడిపి నాయకులు పాల్గొన్నారు

# అభాగ్యుడికి అంత్యక్రియలు నిర్వహించిన వివేకానంద ఫౌండేషన్





పోరుమామిళ్ల మేజర్ న్యూస్ ఎవరూ లేని అభాగ్యుడికి అంత్య క్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్న వివేకానంద ఫౌండేషన్ సంస్థ. సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరు జిల్లా కు చెందిన రామయ్య(70) కుమారి(60) అనే వృద్దదంపతులు కూలీనాలీ చేసుకుని జీవించేవారు. వయసు మీద పడడంతో ఒంట్లో శక్తి లేక, పనిచేయలేక కాసిన్ని మెతుకుల కోసం నెల రోజుల క్రితం కాశినాయన జ్యోతి క్షేత్రానికి చేరుకున్నారు. అయితే రామయ్య కు ఆరోగ్యం క్షీణించడంతో కడప రిమ్స్ కి వెళ్ళాలనుకున్నారు. ఆ క్రమం లో పోరుమామిళ్ళ బస్టాండ్ చేరుకోగానే ఆరోగ్యం మరింత క్షమించడంతో, చేతిలో చిల్లిగవ్వ లేక, బస్ కూడా ఎక్కలేక బస్టాండ్ లోనే రెండు రోజులు సేదతీరారు. గురువారం తెల్లవారుజామున రామయ్య అక్కడే కన్ను మూశాడు. తనకు ఉన్న ఒకే ఒక్కతోడుకు కాలం చెల్లడంతో కుమారి కన్నీరుమున్నీరై, ఏమి చేయాలో దిక్కు తోచకపోవ డంతో ఆమె దీనస్థితిని గమనించిన ప్రయాణికులు వివేకా నంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డికి సమాచారం చేరవేశారు. స్పందించిన రామకృష్ణారెడ్డి తమ సంస్థ ప్రతినిధుల సహకారంతో సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వ హించి మానవత్వాన్ని చాటుకున్నారు.

ఒంటరి అయిన వృద్ధురాలు...

అక్కున చేర్చుకున్న వివేకానంద ఫౌండేషన్.

రామయ్య భార్య కుమారి కి తమ వివేకానంద సేవాశ్రమంలో ఆశ్రయం కల్పించి అక్కున చేర్చుకున్నారు.వీరి సేవాభావాన్ని చూసిన స్థానికులు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కుందారపు గురుమూర్తి, చెముడూరి వీరాస్వామి, సుంకె వెంకటేశ్వర్లు, కొండెపోగు కిరణ్ కుమార్, జి. వెంకటరమణ, నాగరాజు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ పరిష్కారించాకే సీనియారిటీ జాబితాలు విడుదల చేయాలి

## ఎస్టీయు ఏపి కడప జిల్లా శాఖ ప్రాతినిధ్యం



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఉపాధ్యాయ బదిలీల నేపథ్యంలో విద్యాశాఖ విడుదల చేసిన సీనియారిటీ జాబితాలలోని తప్పిదాలను సంపూర్ణంగా పరిష్కరించాకే బదిలీ సీనియారిటీ జాబితా లను విడుదల చేయాలని ఎస్టీయు ఏపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్రెడ్డి సంగమేశ్వర్ రెడ్డి కడప జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ శంషు ద్దీన్ కోరడం జరిగింది. గురువారం గాంధీ నగర్ మున్సిపల్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టులకు పదోన్నతులకు కౌన్సిలింగ్ నిర్వహి స్తున్న సందర్భంగా ఎస్ టి యు నాయకులు కడప జిల్లా డీఈఓ, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ రాజగోపాల్రెడ్డి డీఈఓ కార్యాలయం ఏ.డి మునీర్ ఖాన్ని కలిసి ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలలో అనేక అభ్యంతరాలు ఉన్నాయని వాటి పరిష్కారం కొరకు ఉపాధ్యా యులు గ్రీవెన్స్ రైజ్ చేస్తారని వాటిని సంపూర్ణంగా పరిష్కరించిన తర్వాతే ఖచ్చితమైన సీనియారిటీ జాబితాలో వెలువరచాలని వారిని కోరారు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ విధానంలోనే బదిలీ ప్రక్రియ నిర్వహించాలని వెబ్ కౌన్సిలింగ్ ఒప్పుకోమని ఇప్పటికే సాఫ్ట్వేర్తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని మాన్యువల్ కౌన్సిలింగ్ కడప జిల్లా ఉపాధ్యాయుల మనోగతమని మా అభిప్రాయాన్ని రాష్ట్ర ఉన్నతాధికారులకు నివేదించాలని కోరడం జరిగింది. అలాగే 2023 బదిలీల తర్వాత మళ్లీ నిర్బంధ బదిలీకి గురవుతున్న గ్రేడ్-2 పండితులకు అర్హత ఉన్నవారికి అన్ని రకాల స్పెషల్ పాయింట్లు వర్తింపజేయాలని కోరడం జరిగింది.



# హుషారుగా మహానాడు ఉత్సవానికి

పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్ మండలం లోని చెర్లోపల్లి పంచాయతీ పడాల పల్లి గ్రామంలో చివరి రోజు అయిన మహానాడు పసుపు పండుగకు మండల అధ్యక్షుడు ఎస్పిజిఆర్ ఆధ్వర్యంలో మహిళలు పురుషులు పెద్ద ఎత్తున బయలుదేరారు.. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలుగా ఇంటి వేడుకగా జరుపు కుంటున్న మహానాడు కార్యక్రమానికి మాలో కొద్దిమంది మాత్రమే అరుదుగా వెళ్లేవారని, కానీ ప్రస్తుతం మన జిల్లాలోని అందులో మన కమలాపురం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున జరుపుతున్న ఈ మహానాడు కార్యక్రమానికి వెళుతూ ఉండటం సంతోషంగా ఉందని పేర్కొనటం గమనార్హం.

# గ్రంథాలయంలో డ్రాయింగ్ పోటీలు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఆఫ్రిది, జన విజ్ఞాన వేదిక నాయ కులు దాదాపీర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో గురువారం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీలలో విద్యార్థులు పాల్గొని తమకు నచ్చిన చిత్రాలను వేశారు. మోక్షిత, అయిమన్, హిమనీ, రాజి, మున వ్వర్, మాహిన్, నసీమూన్ తదితరులు వేసిన చిత్రాలను తెలుగు అధ్యాపకులు మహమ్మద్ రఫీ పరిశీలించి ప్రశంసించారు. అనంతరం గ్రంథాలయ అధికారి ఆఫ్రిది మాట్లాడుతూ విద్యార్థు లలో ప్రతిభ ఏ స్థాయిలో ఉందో తెలుసుకునుటకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించామన్నారు. విద్యార్థులు డ్రాయింగ్ పోటీలలో పాల్గొనడం సంతోషంగా ఉంద న్నారు. విజేతలకు సమ్మర్ క్యాంపు చివరి రోజున బహుమతులు అందజేస్తా మన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీర్ బాష, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు

# టీడీపీ కార్యకర్తల గుండె ధైర్యం నారాలోకేష్

## కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి



కడప ప్రతినిధి– మేజర్‌న్యూస్ తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మక వేడుక మహానాడు భారీ బహిరంగ సభ విజయవంతమైంది. రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలి వచ్చిన పార్టీ శ్రేణులతో సభ కిక్కిరిసి పోయిం ది. సభా వేదికపైకి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన సీఎం నారా చంద్రబాబు నాయుడు, మరియు యువనేత నారా లోకేష్‌ను పార్టీ నాయకులతో కలిసి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభలో ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి మాట్లాడుతూ... ఎన్ని కష్టాలు, నష్టాలు వచ్చినా వెన్ను చూపని కార్యకర్తలే టీడీపీ బలమని పేర్కొన్నారు. కార్యకర్తలే తెలుగు దేశం పార్టీకి వెన్నెముక అని కొనియాడారు. నాడు యువగళంలో లోకేష్ మైక్‌ను జగన్ ప్రభుత్వం కట్ చేస్తే.. అసెంబ్లీలో జగన్ మైక్ జనం తీసేశారని ఎద్దేవా చేశారు. టీడీపీ కార్యకర్తల గుండె ధైర్యం యువగళమైతే... ఆ ధైర్యానికే గుండె యువనేత నారా లోకేష్ అని ప్రశంసించారు. అర్ధరాత్రులు జీవోలు తీసు కొచ్చి యువగళం పై కుట్రలు చేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని కుతంత్రాలు చేసినా పాద యాత్ర విజయవంతంగా ముందుకు సాగి పార్టీని అధికారంలోకి తీసు కొచ్చిందన్నారు. ఒక్క పిలుపుతో కోటీ సభ్యత్వాలు సాధించి రికార్డు సృష్టించారని కొనియాడారు. పాతికేళ్ల క్రితం ఏపీలో సాఫ్ట్‌వేర్ అనే కులాన్ని తీర్చి దిద్దిన విజనరీ సీబీఎన్ అని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. నాలుగు దశాబ్దాలుగా క్రమశిక్షణతో, విలువలతో కూడిన రాజకీయ చేస్తున్న చంద్రన్నను.. గత ప్రభుత్వంలోని దుష్టశక్తులు శాసనసభ వేదికగా అవమానించాయని ఆరోపించారు. జైలుకు పంపించి రాక్షసా నందం పొందాయన్నారు. నవ్యాంధ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తపించే ఆ లక్షణమే ఆయుధంగా కుట్రలను తిప్పి కొడుతూ ప్రజాయుద్ధంలో ఘనవిజయం సాధిం చారని ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి వెల్లడించారు. అధికారంలోకి వచ్చాక రిలాక్స్ అవుదా మనుకునే సమయంలో సీఎం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటూ తమను పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. తండ్రిని ఆదర్శంగా తీసుకొని యువనేత లోకేష్ గారు సైతం అదే స్పీడ్‌లో పరిగెడుతూ సీమ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అదే వేగంతో తమ కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్క్ కు ఒక మెగా ఇండస్ట్రీని తీసుకొచ్చి అభివృద్ధి చేయాలని మంత్రిని ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి కోరారు.

# టీడీపీ కార్యకర్త కిరణ్ కుమార్‌కు అండగా ఉంటాం

## జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత

కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ విద్యుద్ఘాతానికి గురైన టీడీపీ కార్యకర్త కిరణ్ కుమార్ రెడ్డిని అన్ని విధాలా ఆదుకుంటామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. నగరంలోని ఓ ప్రైవేటు సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిరణ్ కుమార్ ను కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డితో కలిసి ఇన్చార్జి మంత్రి సవిత గురువారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును కిరణ్ కుమార్ రెడ్డిని అడిగి తెలుసు కున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి, అందిస్తున్న వైద్య సేవల గురించి ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుమారు డు విద్యుత్ షాక్ కు గురికావడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న కిరణ్ కుమార్ రెడ్డి తల్లిని మంత్రి సవిత ఓదార్చారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అన్ని విధాలా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు. మూడ్రోజుల కిందట తన ఇంటిపై టీడీపీ జెండా కడుతుండగా, కిరణ్ కుమార్ విద్యుద్ఘాతానికి గురయ్యాడని మంత్రి తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆవేదనకు గురయ్యారన్నారు. తక్షణమే వెళ్లి కార్యకర్తను పరామర్శించాలని లోకేశ్ ఆదేశించినట్లు మంత్రి సవిత తెలిపారు. విద్యుద్ఘాతం వల్ల కిరణ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారని



తెలిపారు. ప్రస్తుతం కిరణ్ కుమార్‌కు మెరుగైన వైద్యమందిస్తున్నామన్నారు. ఇంకా అవసరమైతే మరింత వైద్య సేవల కోసం వేరే ఆసుపత్రికి తరలించే ఆలోచన చేస్తున్నామన్నారు. టీడీపీ కార్యకర్త కిరణ్ కుమార్ కుటుంబానికి పార్టీ అధిష్టానం అండగా ఉంటుందని, అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల నియోజవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

## ముఖ్యమంత్రికి వినతినందించిన టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

పులివెందుల మేజర్ న్యూస్ యడప పరిసర ప్రాంతంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పులివెందుల సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసిందిగా పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి వినతిని అందించారు. వీటిలో భాగంగా గడచిన వైకాపా ప్రభుత్వంలో అనాలోచితంగా అస్తవ్యస్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు మరుగున పడ్డా యని వాటి ఫలితంగా ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడు తున్నారని వాటిపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి సహక రించవలనని విజ్ఞప్తి చేశారు. అనంతరం మహానాడు ముగింపు బహిరంగ సభను విజయవంతం చేయడం గురించి బీటేక్ రవి సీనియర్ తెలుగు దేశం నాయకులతో సమాలోచనలు నిర్వహించారు.



# ఒకరోజు ముందుగా పెన్షన్ పంపిణీ

## పురపాలక కమిషనర్ రాముడు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల మునిసిపాలిటీ పరిధిలో ఉన్న వృద్ధాప్య, వితంతు, వికలాంగ, ఒంటరి మహిళ వివిధ రకాల పెన్షన్లు ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు జూన్ నెల కు సంబందించి జూన్ 1 వ తేది ఆదివారము శెలవు దినము అయినందున ఈనెల 31వ తేదీన ఉదయం 06.30 గంటల నుండి సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని పులివెందుల పురపాలక కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్‌దారులు అందరూ ఇంటి వద్దనే అందుబాటులో ఉండి ఉదయం 06.30 గంటల నుండి పెన్షన్ పొందవలసినదిగా తెలిపారు. పెన్షన్ దారులు ఎవ్వరూ సచివాలయం దగ్గరకు గానీ, మరి ఏ ఇతర ఆఫీసుల వద్దకు కానీ వెళ్ళవలసిన అవసరం లేదు అని తెలియ జేయడమైనది.

# మహానాడుకు భారీగా తరలిన తెలుగు తమ్ముళ్లు

## బస్సు ట్రాక్టర్లలో – ఏ ఓబయపల్లి టిడిపి కార్యకర్తలు



వల్లూరు మేజర్ న్యూస్ మహానాడు స్ఫూర్తి తెలుగుదేశం మార్గదర్శి" అనే నినాదంతో పబ్బాపురంలో జరుగుతున్న మూడవరోజు మహానాడు భారీ బహిరంగ సభకు గురువారం వల్లూరు మండలం లోని ఏ ఓబాయపల్లి గ్రామం నుంచి తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంగా బస్సు టాక్టర్లలో తరలివెళ్లారు, ఈ సందర్భంగా పార్టీ గ్రామ నాయకులు మామిళ్ళ చెన్నారెడ్డి, పుత్తా ఈశ్వర్ రెడ్డి, దర్శ వెంకట సుబ్బరాయుడు ఇచ్చిన సమాచారం మేరకు రాష్ట్రానికి వెలుగు తీసుకు రావడానికి తెలుగుదేశం పార్టీ చేస్తున్న మహా ప్రయత్నంలో మేము కూడా భాగస్వాములం కావడం గర్వకారణం. మా గ్రామం నుంచి మేమంతా రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణచైతన్య రెడ్డి ఆహ్వానంతో మహానాడు కు వెళ్లడం జరిగిందన్నారు, ఇది కేవలం సభ కాదు, ఇది భవిష్యత్తు ఆవిష్కరణ. రాష్ట్ర పునర్నిర్మాణానికి మార్గదర్శకంగా నిలిచే మహానాడులో పాల్గొనడం ప్రతి కార్యకర్త బాధ్యత. నాయకత్వ మార్పు కోసం ప్రజల్లో కనిపిస్తున్న తహతహలకి మహానాడు ఓ శబ్దాతీత స్పందన అని అన్నారు. బస్సులు, టాక్టర్లు, ద్విచక్రవాహనాలతో గ్రామం నిండా పసుపు జెండాలు రెపరెపలాడగా, తెలుగు తమ్ముళ్ల నినాదాలతో వాతావరణం మార్మోగింది, అతిరథ మహారథుల సమక్షంలో జరిగే ఈ బహిరంగ సభ మన కడప జిల్లాలో కమలాపురం పరిధిలో నిర్వహించడం ఆనందకరంగా ఉందని తెలియపరిచారు..

# ఎంఎస్‌ఎంఇల అభివృద్ధికి ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వర్క్ షాప్




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ వైఎస్ఆర్ జిల్లా కడపలోని జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సామర్థ్యాన్ని మెరుగుపరచేందుకు రాంప్ ద్వారా ఉద్యమ్ నమోదు పై శిక్షణా కార్యక్రమం నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ లో నిర్వహించబడింది. కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చాంద్‌భాషా ప్రారంభించారు. కార్యక్రమంలో పరిశ్రమల చట్ట బద్ధత, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, నమోదు విధానం, ఆన్‌లైన్ ప్రక్రియలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో జిల్లాలోని యువ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పరిశ్రమల ప్రోత్సాహక అధికారులు శైలజ, పవన్‌కుమార్ పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పరిశ్రమల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా వైఎస్ రాజారెడ్డి జయంతి వేడుకలు

వేంపల్లె మేజర్ న్యూస్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తండ్రినైనా వైఎస్ రాజారెడ్డి శత జయంతి వేడుకలను వేంపల్లెలో వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం వైఎస్ రాజారెడ్డి శత జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జడ్పిటిసి రవి కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక రాజీవ్ కాలనీలో ఉన్న అమ్మ అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. గతంలో వైఎస్ రాజారెడ్డి పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి, వైసిపి మండల ఉపాధ్యక్షులు మునీర్, రవి శంకర్ గౌడ్, వైసిపి యువ నాయకులు సింగారెడ్డి రోహన్ నాగిరెడ్డి, వైసీపీ నాయకులు బి.ఎస్ షేక్షావలి, కటిక



చంద్రశేఖర్, కమతం రాజా, భారతి, సల్మా, అసానయ్య, బ్రహ్మయ్య, నరసింహ గౌడ్, మునేష్, బాబా షరీఫ్ మటన్ బాబా, షామీర్ బాష, ముత్యాల రమేష్, కటిక నాగేంద్ర బ్రహ్మయ్య తో పాటు పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# సీమ గడ్డ టిడిపి శాశ్వత విజయానికి చిరునామా

## రాయలసీమ సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి

## మహానాడులో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : సీమ గడ్డ తెలుగుదేశం పార్టీ శాశ్వత విజయానికి చిరునామా అని, 1983 ఎన్టీఆర్ హయాంలో రాయలసీమ సముద్రాభివృద్ధికి అడుగులు పడగా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాయలసీమ సమగ్ర అభివృద్ధి పరిపూర్ణం కాబోతోందని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కడప పరిధిలో ఏర్పాటు చేసినటువంటి మహానాడు కార్యక్రమంలో రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 1983 కి ముందు కక్షలు కార్పన్యాలతో తినడానికి తిండి లేక తాగడానికి నీరు లేక ఉపాధి కోసం వలస వెళుతున్న రాయలసీమ ప్రజలకి ఆనాడు అన్న ఎన్టీఆర్ నేనున్నానంటూ తన పాలన ద్వారా భరోసా కల్పించగా నాటి నుండి నేటి వరకు అన్న ఎన్టీఆర్ ఆశయాలను సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తూ హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ ప్రాజెక్టులను ప్రారంభించి రాయలసీమ ప్రజలకు నీరు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు, కుప్పం కంటే పులివెందుల కే ప్రాధాన్యతనిస్తూ తాగునీరు అందించిన ఘనత చంద్రబాబు దేనని, ఐదు సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పులివెందుల ప్రాంతానికి అదనంగా ఒక ఎకరాకు కూడా నీరందించిన పాపాన పోలేదని, జగన్మోహన్ రెడ్డిని తన చెల్లి, తల్లి మరియు చర్లపల్లి జైల్ మేట్ అయినటువంటి విజయసాయిరెడ్డి కూడా నమ్మడం లేదని, రాయలసీమ గడ్డపై రాయలసీమ డిక్లరేషన్ కోసం నారా లోకేష్ మేధావులు, రైతులు మరియు సంఘాలతో చర్చించడం జరిగిందని, పాదయాత్ర సందర్భంగా రాయలసీమ ప్రజల కష్టాలను కల్లారా చూడడం జరిగిందని కచ్చితంగా రానున్న నాలుగు సంవత్సరాలలో రాయలసీమ సమగ్ర అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని అదేవిధంగా చక్రాయపేట మండలంలో గత ప్రభుత్వం ప్రారంభించి ఆపేసిన కావేటి వాగు ప్రాజెక్టును పూర్తి చేసేందుకు నారా లోకేష్ గారు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా వైఎస్ రాజారెడ్డి జయంతి వేడుకలు



**చక్రాయపేట, మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తండ్రి వైఎస్ రాజారెడ్డి శత జయంతి వేడుకలను వేంపల్లెలో, చక్రాయపేట వైస్సార్సీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. గురువారం వైఎస్ రాజారెడ్డి శత జయంతిని పురస్కరించుకొని పాత గండి రోడ్ లో గల మదర్ తెరిసా వృద్ధాశ్రమంలో వైస్సార్సీపీ నాయకులు ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం చేశారు. గతంలో వైఎస్ రాజారెడ్డి పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి చక్రాయపేట మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, సచివాలయాల జేఏసీ కన్వీనర్ లోమడ రామాంజనేయరెడ్డి, వైస్సార్సీపీ జిల్లా జనరల్ సెక్రటరీ ఈశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ మోహన్ రెడ్డి,తో పాటు పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## మహానాడు విజయవంతం చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు

### మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**కడప, మేజర్‌న్యూస్ :** గత మూడు రోజులుగా మన కడప వేదికగా జరిగిన మహానాడు – 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అత్యంత క్రమశిక్షణతో, నిబద్ధతతో, శక్తివంచన లేకుండా కృషి చేసి మన కడప జిల్లా ఖ్యాతిని రాష్ట్రమంతా మెచ్చుకునేలా చేసిన కడప నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహానాడు విజయవంతం కోసం అహర్నిశలు కష్టపడిన మా నాయకుడు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కడప జిల్లా టిడిపి అధ్యక్షుడు రెడ్డప్ప గారి శ్రీనివాసన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కడప శాసన సభ్యురాలు మాదవి రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మహానాడుకు లక్షల్లో వచ్చిన తెలుగు తమ్ముళ్లు

### వల్లూరు దారిలో భోజన వసతి – ఎమ్మెల్యే పుత్తా సహకారం



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మహానాడు పండుగకు తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లుకు అక్క చెల్లెమ్మలకు అందరికీ భోజన వసతి కల్పించిన కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, మహానాడు స్ఫూర్తి మార్గదర్శి అనే నినాదంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు యుగపురుషుడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా కడపలో మూడు రోజులపాటు మహానాడు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ, 27 28 29 ప్రతిరోజు రాష్ట్ర నలుమూలల నుంచి టిడిపి నాయకులు కార్యకర్తలు వస్తున్నాడంతో అదేవిధంగా 29 గురువారం మహానాడు చివరి రోజు భారీ బహిరంగ సభకు తరలివస్తున్న ప్రతి ఒక్కరికి కమలాపురం నియోజకవర్గం పరిధిలోని కమలాపురం వల్లూరు దారిలో వెళ్ళు వారికి అచ్చింతల ఓబాయపల్లి సమీపంలో కమలాపురం ఎమ్మెల్యే సహకారంతో వచ్చిన వారందరికీ భోజనాలు పెట్టడం జరిగింది, వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, మండల టిడిపి నాయకులు యువత పాల్గొని ప్రతి ఒక్కరికి భోజనాలు అందే విధంగా పనిచేశారు, మహానాడుకు లక్షల మంది రావడంతో కమలాపురం వల్లూరు దారిలో ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి సహకారంతో త్రాగునీరు భోజనాలు ఏర్పాటు పై సంతోషం వ్యక్తం చేసిన తెలుగు తమ్ముళ్లు, అక్క చెల్లెమ్మలు..

## బండలాగుడు పోటీలలో రంగసాయిపల్లె ఎద్దులకు మొదటి బహుమతి



**చాపాడు, మేజర్‌న్యూస్ :** అభయ ఆంజనేయస్వామి 16వ వార్షికోత్సవం రాజువారి పేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాపాడు మండలం రాజువారిపేట గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాల మరియు కొళాటంలతో రాజువారిపేట సందడిగా మారింది అనంతరం వృషభరాజములచే బండలాగుండు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కడప జిల్లా రంగసాయపల్లెకు చెందిన మార్తల వెంకటసుబ్బారెడ్డి ఎద్దులు 3903 అడుగులు లాగి మొదటి బహుమతి గెలుచుకున్నాయి. కడప జిల్లా చాపాడు మండలం, రాజోరిపేటకు చెందిన లింగారెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఎద్దులు 3753 అడుగుల దూరం లాగి రెండో బహుమతి గెలుచుకున్నాయి. అనంతపురం జిల్లా వరదాయపల్లెకు చెందిన శ్రీరాములు ఎద్దులు 3630 అడుగులు లాగే మూడో బహుమతి గెలుచుకున్నాయి. మొదటి బ్రహుమతి 50వేలు, రెండవ బ్రహుమతి 40వేలు, మూడవ బ్రహుమతి 30వేల రూపాయాల బ్రహుమతులను నిర్వాహకులు వృషభరాజముల యజమానులకు అందజేశారు.

## వృద్ధులు నిరాశ్రయులకు అన్నదానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కీ.శే. కొండారు పాండురంగయ్య ఏపీఎస్ ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ వర్ధంతి సందర్భంగా వీరి కుమారుడు కొండారు రంగనాథ్ ఆర్టీసీ జోనల్ వర్క్ షాప్ వాల్కనేజర్, కోడలు మల్లేశ్వరి లు హిమ వర్షిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రేమాలయ నిరాశ్రయుల నివాస వసతి గృహంలోని నిరాశ్రయులు, వృద్ధులకు అన్న ప్రసాదం అందించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహంలో అన్నదానం చేయడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. హిమ వర్షిణి ఫౌండేషన్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. అన్న ప్రసాద దాతలకు నిరాశ్రయుడు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కానిస్టేబుల్ గుండ్ల కొండ రవి, పుట్టా పురుషోత్తం, రెడ్డి లక్ష్మణ్, వెంకట సురేష్ బాబు ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి దాతలు పాల్గొన్నారు

## మహానాడుకు తరలివెళ్లిన తెదేపా శ్రేణులు



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : కడప గడపలో తొలిసారి జరిగిన మహానాడుకు ఖాజీపేట మండలం నుండి భారీ ఎత్తున తెదేపా నాయకులు , కార్యకర్తలు తరలివెళ్లారు. ముఖ్యంగా సన్నపల్లి గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సోమల త్రివిక్రమ్ రెడ్డి మరియు తుమ్మలూరు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమానికి బయలుదేరారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సారద్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సును సోమల మణినాథరెడ్డి, తుమ్మలూరు చిన్న సుబ్బారెడ్డిలు జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తుమ్మలూరు వీరశేఖర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, వీరారెడ్డి, , రాగ శ్రీనివాసులు, మన్యం వెంకటసుబ్బయ్య, ఎర్రమాచు సాంబశివారెడ్డి, కె . రఘునాథ రెడ్డి, దువ్వూరు బాలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూవివాదం కేసులో 6మందికి రిమాండ్

**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండలం వి.రాజుపాలెం గ్రామంలో మంగళవారం జరిగిన భువివాదంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ కేసులో గురువారం పళ్లెం వెంకట సుబ్బయ్య, పళ్లెం రమణ మరియు పళ్లెం మహేష్ లతో పాటు మరో ముగ్గురుని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్.ఐ చిన్నపెద్దయ్య తెలిపారు.

## సీఎం చంద్రబాబుకు జిల్లా నేతల సాదర వీడ్కోలు

**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్:** నాలుగు రోజుల జిల్లా పర్యటన ముగించుకుని కడప విమానాశ్రయం నుండి తిరుగు పయనమైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు జిల్లా అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు సాదర వీడ్కోలు పలికారు. ఈ నెల 26వ తేదీ జిల్లాకు చేరుకున్న ముఖ్యమంత్రి షెడ్యూలు ప్రకారం 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని.. గురువారం సాయంత్రం 6.00 గంటలకు కడప విమానాశ్రయం నుండి ఢిల్లీకి తిరుగు పయనమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సాదర వీడ్కోలు పలకాగా.. పలువురు మంత్రులు ముఖ్యమంత్రి తోపాటు వెళ్లారు.కడప విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు పలికిన వారిలో.. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, జమ్మలమడుగు ఆర్డిఓ సాయిశ్రీ తదితరులు ఉన్నారు. వీరితో పాటు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి, యువ నాయల్లకులు భూపేష్ రెడ్డి, ఉక్కు ప్రవీణ్, తదితర నాయకులు, అధికారులు ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

## పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహానాడుకు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** గురువారం కడపలో జరిగిన మహానాడు భారీ బహిరంగ సభకు బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, కడప డీసీసీబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి పిలుపుమేరకు అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ నుండి భారీ సంఖ్యలో దాదాపు 700 మందిని టిడిపి కార్యకర్తలను మహిళలను, రాజశేఖర్ రెడ్డి సొంతంగా ఏడు బస్సులు, ఏడు కార్లు, వంద బైకులను ఏర్పాటు చేసి టిడిపి శ్రేణులను కడపలో జరిగే మహానాడు భారీ బహిరంగ సభకు తరలించారు ఎస్ వెంకటాపురంలో రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. రాజశేఖర్ రెడ్డి కి ఎస్ వెంకటాపురం తన కంచుకోటగా మారనుందా అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి మహానాడుకు తన సొంత పంచాయతీ కుంభగిరి నుండి వందల సంఖ్యలో కార్యకర్తలను మహానాడుకు తరలించడంలో సక్సెస్ అయ్యాడనీ టిడిపి శ్రేణులు పేర్కొంటున్నారు ఎస్ వెంకటాపురంలో ఒక్క పిలుపు ఇవ్వగానే భారీగా పాల్గొన్న కార్యకర్తలకు మహిళలకు రాజశేఖర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిమెంట్ కృష్ణారెడ్డి, జెసిబి సుబ్బారెడ్డి, తిరుపాల్ రెడ్డి పరశురాముడు, పెంచలయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు విజయవంతం

**టిడిపి యూత్ నాయకులు నేలటూరు సంజీవ రాయుడు యాదవ్**



దువ్వూరు, మేజర్‌న్యూస్ : కడపలో జరిగిన మహానాడు కార్యక్రమానికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సూచనలతో దువ్వూరు మండలం నుంచి తెదేపా నాయకులు కార్యకర్తలు యూత్ తరలి వెళ్లి మహానాడు కార్యక్రమాన్ని విజయం చేయడం జరిగినది అని టిడిపి యూత్ నాయకులు నేలటూరు గ్రామానికి చెందిన సంజీవ రాయుడు యాదవ్ తెలిపారు.


## మహానాడుకుభారీ జన సమీకరణ

**పర్యవేక్షించిన మహేశ్వరరెడ్డి**




**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** కడప సమీపంలోని పబ్బాపురం లో గురువారం జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు బహిరంగ సభకు రాజుపాళెం మండలం నుండి భారీ ఎత్తున జన సమీకరణ చేశారు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వరరెడ్డి పర్యవేక్షణలో మండలంలోని 15 గ్రామ పంచాయతిలు మజరా గ్రామాలకు82 బస్సులు ద్వారా పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు తరలి వెళ్లారు టిడిపి నాయకులు కార్యకర్తలు సొంత వాహనాల్లో బయలుదేరారు కొంతమంది యువకులు ద్విచక్ర వాహనాల్లో వెళ్లారుఎంతో ఉత్సాహంగా కడప లో జరిగిన మహానాడు బహిరంగ సభలో పాల్గొన్నారు ఆయా గ్రామాల టిడిపి కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో బహిరంగ సభకు వెళ్ళిన వారికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు బహిరంగ సభకు వెళ్లి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తిరిగి కార్యకర్తలుప్రజలను వారి గ్రామాలకు చేర్చారు.

## వికాసిత్ సంకల్ప ఆహాయాన్ కార్యక్రమం




**కలసపాడు మేజర్‌న్యూస్:** కేవీకే వనిపెంట ఆధ్వర్యంలో కలసపాడు మండలంలో వికసిత్ కృషి సంకల్ప అహయాన్ కార్యక్రమాన్ని గురువారం కేవీకే వనిపెంట వారి ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభయన్ కార్యక్రమాన్ని పెండ్లిమర్రి, కలసపాడు, చెన్ను పల్లె గ్రామాలలో విజయ వంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ చిరుధాన్యాల పరిశోదనా సంస్థ నుండి ముగ్గురు ప్రధాన శాస్రవేత్తలు డాక్టర్. వి. సుబ్బారాయుడు, డాక్టర్ శ్యామ్ ప్రసాద్,డాక్టర్ ఎవి డాక్టర్ఉమాకాంత్ పాల్గొని చిరుధాన్యాల రకాలు, యాజమాన్య పద్ధతులు గురించి క్లుప్తంగా వివరించారు. కేవీకే అధిపతి యం డాక్టర్ బాలకృష్ణ ఈ కార్యక్రమం ఉద్దేశాలు కార్యాచరణ ప్రణాళిక గురించి తెలియకజేశారు. వ్యవ సాయ, ఉద్యాన, పశు సంవర్ధక, శాస్త్రవేత్తలు, మరియు అధికారులు పాల్గొని ఈ ఖరీఫ్ సీజన్లో లో తీసుకోవసిన మెలకువలు యాజమాన్య పద్ధతులు, కొత్త వంగాడాలు, రైతు సందేహాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం ఈ రోజునుండి జూన్ 12 వ తేదీ వరకు దేశమంతా జరుగుతుందని తెలియజేసారు. సుమారు మూడు గ్రామాలనుండి 500 మంది రైతులు పాల్గొని సభ ను జయప్రదం చేసారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శనానికి రమ్మని దేవదాయ శాఖ మంత్రిని కోరిన ఫిట్ పర్సన్




బ్రహ్మంగారిమఠం, **మేజర్‌న్యూస్:** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ కలిసి వారిని శేష వస్త్రాలతో సన్మానించారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ప్రసాదములు, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఫోటోను వారికి అంద జేయడం జరిగినది. అనంతరం వారిని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శనార్థం రావాలని ఆహ్వానించడం జరిగింది.

## యర్రగుంట్ల నుంచి మహానాడుకు భారీగా తరలిన టిడిపి శ్రేణులు




యర్రగుంట్ల **రూరల్, మేజర్‌న్యూస్:** కడప లో ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమానికి జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలో యర్రగుంట్ల మండలం పరిధిలో గ్రామాల టిడిపి శ్రేణులు అత్యంత ఉత్సాహంగా భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మాజీ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి యర్రగుంట్ల లో ఉండి టీడీపీ నాయకులు కార్యకర్తలను పలకరిస్తు మహానాడుకు పంపించారు. ఇల్లూరు గ్రామ ఉప సర్పంచి మోపూరి బాధుల్లారెడ్డి అధ్వర్యంలో గ్రామం నుంచి తరలి వెళ్లారు.

## మహానాడుకు తరలిన టిడిపి శ్రేణులు



పులివెందుల **మేజర్‌న్యూస్ :** కడపలో ఏర్పాటు చేసినటువంటి మహానాడు కార్యక్రమాలకు పులివెందుల నియోజకవర్గ పరిధిలో టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరాగా పులివెందుల మార్గం నుండి కడపకు తరలి వెళ్తున్న తెలుగు తమ్ముళ్లకు పులివెందులలోని మెడికల్ కాలేజీ వద్ద టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో భోజన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీకి 2024 ఎన్నికల్లో దక్కిన అద్భుత విజయాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక మెడికల్ కాలేజీ వద్ద బీటెక్ రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి భోజన సౌకర్యాలరే విజయ్ కుమార్ రెడ్డి, తూగుట్ల మధు, తూగుట్ల రాజశేఖర్ మరియు ఇతర శ్రేణులు ఎంతో శ్రమించి కార్యక్రమ విజయవంతానికి తమ వంతు పాత్ర పోషించారు.

## అట్లూరు నుండి మహానాడుకు భారీగా తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు



అట్లూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ మహానాడు 2025 ను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇప్పటి వరకు కనీవినీ ఎరుగని రీతిలో కడప జిల్లాలో నిర్వహిస్తుండటంతో ఈనెల 27వ తేదీతో ప్రారంభమై 28,29 తేదీలలో వరసగా మూడు రోజులపాటు ఎంతో బ్రహ్మాండంగా నిర్వహించడంతో గురువారం మహానాడు భారీ బహిరంగ సభకు బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి , బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పిలుపుమేరకు కడప డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అట్లూరు మండలం నుండి కడపలో జరిగే మహానాడుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు మహిళలు భారీగా తరలి వెళ్లారు మండలంలోని ప్రతి పంచాయతీ నుండి బస్సులను ఆయా గ్రామాల టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ జెండాలను ఊపి బస్సులలో ఎక్కి మహానాడు కు తరలి వెళ్లారు డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి స్వగ్రామం వేమలూరు నుండి భారీ సంఖ్యలో రెండు బస్సుల నిండా అలాగే కార్లను ఏర్పాటు చేసుకొని మహానాడుకు వెళ్లారు అట్లూరు మండలం నుండి భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలతో పాటు గా మహిళలు కూడా స్పందించి మహానాడు భారీ బహిరంగ సభకు హాజరవడంతో మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులలో హస్తకళ నైపుణ్యాన్ని పెంచాలి




**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని ఫాదర్ సామెల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ వేసవి కాల శిక్షణా శిబిరంలో ఉన్న విద్యార్థులలో నైపుణ్యతను గుర్తించి వారికి హస్తకళపై అవగాహన కల్పించాలని లలిత కళాభిరామ పించం అధ్యక్షులు కళా రత్న అవార్డు గ్రహీత గొల్లపల్లి జయన్న తెలిపారు. గురువారం వారు క్యాంపు డైరెక్టర్లతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ చేతిలోని నైపుణ్యతను గుర్తించి హస్తకళలపై ప్రావీణ్యం సంపాదించాలని తెలిపారు. తద్వారా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను ఉపాధ్యాయులు కూడా గుర్తించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. లలిత కళాభిరామ పించం తరుపున వేసవికాలంలో బాటసారులకు త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. జీవితంలో ప్రతి ఒక్క విద్యార్థి ఒక మంచి కార్యక్రమాన్ని తలపెట్టి దాన్ని పూర్తి చేసి మీ జీవితాన్ని సార్థకత చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లలిత కళాభిరామ పించం సెక్రటరీ మంజుల జయన్న, వైస్ ప్రెసిడెంట్ గురయ్య, కార్యకర్తలు ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డిపుట్టినరోజు సందర్భంగా పలువురు శుభాకాంక్షలు



దువ్వూరు, మేజర్‌న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దువ్వూరు మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల వైసిపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం వైసీపీ నాయకుల మధ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎంపీ వైయస్అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి నాయకులు, మండల వైకాపా నాయకులు, వైకాపా అభిమానులు, ఇతర పార్టీ నాయకులు శంకర్ రెడ్డి కి మెసేజ్ లో ద్వారా, ఫోన్ ద్వారా,కొందరు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.